# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
# సాంఘికశాస్త్రం
# (తెలుగు మీడియం)
# SET - I

**తరగతి : 9 (పేపర్ 2)** **మూల్యాంకనా సూత్రాలు**

---

**పార్టు - ఎ**

## SECTION - I

1. యూరప్‌లో మొదలయిన క్రొత్త సాంస్కృతిక ఉద్యమాన్ని పునరుజ్జీవనం అంటారు.

2. "ప్రాతినిధ్యం లేకుండా పన్నులు లేవు" అని నినదించండి.

3. జర్మనీ ( ప్రపంచ పటంలో జర్మనీని గుర్తించండి )

4. (ఎ) కాలువల ద్వారా, రవాణాకు తక్కువ ఇందనము ఉపయోగించి ఇందన పొదుపు చేయవచ్చు

   (బి) ప్రయాణీకులను, సరుకులను వేగంగా, తక్కువ ఖర్చుతో రవాణా రైళ్ళ ద్వారా చేయవచ్చు

## SECTION - II

5. ఎ. పారిశ్రామిక విప్లవం వల్ల పిల్లలు, మహిళల పనిలో ముఖ్యమైన మార్పులు వచ్చాయి.

   బి. విరామం లేకుండా అనేక పనిగంటలు ఒకే పనిని చేస్తు ఉండాలి. ఆ పనిపై కఠినమైన నిఘా ఉండి

   సి. చేసిన తప్పులు తీవ్రంగా శిక్షించేవారు.

   డి. దీర్ఘకాలిక పనిగంటలు, ఆదివారం నందు యంత్రాలను శుభ్రం చేయడం వంటి పనుల వల్ల పిల్లలకు తాజాగాను, తగినంత వ్యాయామం ఉండేదికాదు. యంత్రాలలో పిల్లల జుట్టు ఇరుక్కుపోయేది, చేతులు నలిగి పోయేవి.

6. (ఎ) రాజుకు

   (బి) క్రియాశీలక పేరులు ఎన్నుకుంటారు.

7. (ఎ) వ్యక్తిగత స్వేచ్ఛ, చట్టం ముందు అందరూ సమానులనే భావన, రాజ్యాంగం, పార్లమెంటు ద్వారం ప్రాతినిధ్య ప్రభుత్వం వ్యక్తిగత ఆస్తిహక్కు, వయోజనులందరిరీ ఓటుహక్కు, స్వేచ్ఛా మార్కెట్లు మొదలైన అంశాలెన్నో మనదేశంలో అమలులో ఉన్నాయి.

   (బి) అందువల్ల మనదేశంలో ఉదారవాద ప్రజాస్వామిక రాజకీయ విధానం ఉన్నదని చెప్పవచ్చు.

8. ఎ) భారతదేశ పౌరునిగా వలస విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తాను.

   బి) ఎంతో సంపద, వనరులు తరలిపోవడమే కాకుండా ఎంతోమంది కట్టుబానిసలుగా బ్రిటీష్‌వారికి పనిచేశారు.

9. ఎ) సతీసహగమనం, ఆడపిల్లలు పుట్టగానే చంపివేయడం, బలవంతంగా విధవను చేయడం లాంటి దురాచారాలను సమర్ధించను.

   బి) ప్రస్తుత సమాజంలో ఇలాంటి దురాచారాలు లేవు.

## SECTION - III

10(ఎ) ఎ) 1848 తరువాత ప్రజాస్వామ్యం, విప్లవాల నుండి యూరప్‌లో జాతీయతావాదం దూరం అయ్యింది.

   బి) జర్మనీలో మధ్య తరగది ప్రజలలో జాతీయతా భావం విస్తృతంగా పెరిగింది. వీరు జర్మనీలోని వివిధ ప్రాంతాలను సమాఖ్యగా ఏర్పరచి ఎన్నికైన పార్లమెంటు పాలనలో జాతీయ రాజ్యంగా మలచడానికి ప్రయత్నించారు. ఈ ఉదారవాద ప్రయత్నాన్ని రాచరిక, సైనిక శక్తులు అణచివేశాయి. ఇందులో జంకర్లు అనే ప్రష్యా బడా భూస్వాములు కూడా సహకరించారు.

   సి) అప్పటినుండి జాతిని ఏకం చేసి ఉద్యమానికి రష్యా నాయకత్వం వహించసాగింది.

   డి) ప్రష్యా సైన్యం, పాలనా యంత్రాంగం సహాయంతో ప్రష్యా ప్రధానమంత్రి బట్టోవాన్ బిస్మార్క్ ఈ ప్రక్రియను

సూత్రధారిగా వ్యవహరించారు. ఏడు సంవత్సరాలలో ఆస్ట్రేలియా, డెన్మార్క్, ఫ్రాన్స్ పై జరిగిన మూడు యుద్ధాలలో ప్రష్యా విజయం సాధించడంలో జర్మనీ ప్రక్రియ పూర్తయ్యింది.

**లేదా**

**(బి)** ఎ) పారిశ్రామిక విప్లవం వల్ల మహిళల పనిలో మార్పులు వచ్చాయి. పల్లెల్లో మహిళలు వ్యవసాయ పనులు చేసేవారు. పశుపాలన, కట్టెపుల్లలు ఏరుకొనుట, యింటి దగ్గర రాట్నం మీద నూలు వడికే పనులు చేసేవారు.

బి) పారిశ్రామిక విప్లవం వల్ల కర్మాగారాలలో పనిచేయడం ప్రారంభించారు. విరామం లేకుండా గంటల తరబడి పనులు ఒకే పని చేసేవారు. వారు ఏసే పనిపై కఠినమైన నిఘా వుంది. చేసిన తప్పులను తీవ్రంగా శిక్షించేవారు.

11.**(ఎ)** ఎ) 1780–1850ల మధ్యకాలంలో బ్రిటన్ పరిశ్రమల ఆర్థిక విధానంలో సంభవించిన మార్పులను "తొలి పారిశ్రామిక విప్లవం" గా పేర్కొంటారు.

బి) అప్పుడు పట్టణాలలో కార్మికుల సగటు జీవితకాలం యితర సామాజిక బృందాలతో పోలిస్తే తక్కువగా ఉంది.

సి) సగటు జీవతకాలం బర్మింగ్ హోమ్‌లో 15సం॥లు, మాంచెస్టర్‌లో 17, డర్బీలో 21సం॥ ఉండేది.

డి) నీటి కాలుష్యం వల్ల వ్యాపించే కలరా, టైఫాయిడ్, గాలికాలుష్యం వల్ల వచ్చే క్షయ వంటి అంటువ్యాధుల వ్ల మరణాలు అధికంగా ఉండేది.

**లేదా**

**(బి)** ఎ) జనాభాలో అన్ని వర్గాల వారికీ ఓటుహక్కుని విస్తరింపచేయాలన్న ఉద్యమం 1830–1870ల మధ్యకాలంలో బాగా విస్తరించింది.

బి) ఓటు హక్కుని కోరుతూ ఇంగ్లాండు వంటి దేశాలలో మహిళలు పెద్ద సంఖ్యలో ప్రదర్శనలో పాల్గొన్నారు.

సి) మహిళలకు ఓటుహక్కుని కోరేవాళ్ళుగా వాళ్ళని వ్యవహరించేవారు.

డి) 1917 లో జరిగిన రష్యా విప్లవం ప్రథమంగా మహిళలందరికి ఓటు హక్కుని కల్పించింది.

ఇ) ఇంగ్లాండులో 1918లో కొంతమంది మహిళలకు ఓటుహక్కు కల్గించారు. వయోజనులైన మహిళందరికీ ఈ హక్కు 1928లో లభించింది.

12.**(ఎ)** ఎ) ఫ్రాన్స్ రాజ్యానికి చెందినది

బి) ఉదారవాద సిద్ధాంతం

సి) ఉదారవాద జాతీయతావాదం

డి) కులానవర్గం

**లేదా**

**(బి)** ఎ) మూడు వర్గాలు

బి) పెద్ద వ్యాపారస్తులు, వాణిజ్యవేత్తలు, న్యాయస్థాన అధికారులు, న్యాయవాధులు, రైతులు, చేతివృత్తివారు, కళాకారులు, చిన్న రైతులు, భూమి లేని కూలీలు

సి) పన్నులు చెల్లించాల్సి వచ్చేది. (3వ ఎస్టేట్)

డి) మొదటి ఎస్టేట్ అయిన మతాధిపతులు, కులానవర్గం,(రెండవస్టేటు), పన్నులు చెల్లించేవాళ్ళు కాదు. వీరు పన్ను చెల్లింపు నుండి మినహాయింపు పొందారు.

13. **(ఎ అండ్ బి)** మ్యాప్ పాయింట్ .............

**పార్టు - బి**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 14(ఎ) | 15(సి) | 16(సి) | 17(ఎ) | 18(డి) | 19(ఎ) | 20(డి) |
| 21(డి) | 22(ఎ) | 23(సి) | 24(సి) | 25(ఎ) | 26(బి) | 27(డి) |
| 28(ఎ) | 29(బి) | 30(ఎ) | 31(సి) | 32(ఎ) | 33(ఎ) | |